ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శనివారం 6 సెప్టెంబరు 2025


పెద్దపల్లి ఎల్లమ్మ చెరువులో వినాయక నిమజ్జనం


పెద్దపల్లిలో గణేశుడిని నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు


గోదావరిఖనిలో కారుపై గణనాథున్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న భక్తులు


బైక్‌పై..


ట్రాక్టర్‌పై..

వినాయక..వీడ్కోలు

- ఘనంగా గణనాథుల నిమజ్జనం
- ఆకట్టుకున్న శోభాయాత్ర
- ఖని గోదావరి నదికి తరలివచ్చిన వినాయకులు
- పోలీసుల భారీ బందోబస్తు

నవరాత్రులు పూజలందుకొన్న గణనాథుడికి శుక్రవారం భక్తులు వీడ్కోలు పలికారు. గోదావరిఖని, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ తదితర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనిలోని గోదావరి బ్రిడ్జి వద్దకు ఖనితోపాటు మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన గణనాథులను నిమజ్జనం చేశారు. గోదావరిఖని చౌరస్తా వద్ద శోభాయాత్రగా వచ్చిన గణపతులకు స్వాగతం పలికారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు అంగరంగవైభవంగా జరిగింది. గణపతి బొప్ప మోరియా....బోలో గణేష్ మహరాజ్‌కి జై నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళల కోలాటాలు...యువకుల నృత్యాలతో ఉత్సాహంగా సాగాయి. శుక్రవారం ఉదయం వినాయకుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద లడ్డు, ఇతర సామగ్రి వేలం నిర్వహించారు. భక్తులు పోటీపడి సొంతం చేసుకున్నారు. అనంతరం సుందరంగా తీర్చిదిద్దిన వాహనాలపై గణపతి ప్రతిమలను ఊరేగించారు. డప్పు చప్పుళ్ళు, నృత్యాలు, ఏకరూప దస్తులతో ఊరేగింపులు కనువిందు చేశాయి. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.


గోదావరిఖనిలో భారీ గణపతి


గోదావరిఖని చౌరస్తాలో యువకులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్


గణపతి నిమజ్జనానికి వెళుతున్న మహిళలు


చౌరస్తాలో నృత్య ప్రదర్శన


గోదావరిఖని చౌరస్తాలో యువతి సాంస్కృతిక ప్రదర్శన


మైటెంక్లయిన్ కాలనీలో బాల గణేషుడిని నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు


మంథని ఊరేగింపులో నృత్యాలు


కాల్వశ్రీరాంపూర్‌లో మహిళల కోలాటం


పెద్దపల్లి ఎల్లమ్మచెరువు వద్ద కలెక్టర్ శ్రీహర్ష

మిగతా 8లో

ఆర్జీ-3లో పర్యటించిన అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్


ఆర్జీ-3లో పర్యటిస్తున్న సి.సి.ఎఫ్

రామగిరి, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): అటవీశాఖచీఫ్ కన్జర్వేటర్(కాళేశ్వరం) డాక్టర్ ప్రభాకర్ శుక్రవారం ఓసిపి-2లో పర్యటించారు. ప్రాజెక్టు పరిధిలోని ఒబి డంప్‌లపై సుమారు 65హెక్టార్ల భూమిని అటవీశాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా పర్యటించారు. అనంతరం రామగిరి అతిథిగృహంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు ప్రాజెక్టు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతరం మొక్కలను నాటారు. డీఎఫ్‌వో శివయ్య, ప్రాజెక్టు అధికారి వెంకటరమణ, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, అధికారులు జనార్ధన్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వో రమేశ్, ఫారెస్ట్రీ అధికారిణి మేఘనలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే విజయరమణారావు

8

సాదా బైనామాలపై ఆశలు



- క్రమబద్ధీకరణపై మధ్యంతర ఉత్తర్వులను నిలిపి వేసిన హైకోర్టు
- జిల్లాలో పెండింగ్‌లో 33,555 దరఖాస్తులు
- భూ హక్కుల కోసం ఐదేళ్లుగా నిరీక్షణ
- భూ భారతి చట్టంతో మార్గం సుగమం
- త్వరలో జారీ కానున్న మార్గదర్శకాలు..

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

సాదాబైనామాల క్రమబద్ధీకరణపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సాదా బైనామాల కోసం 2020లో గత ప్రభుత్వం తీసుక వచ్చిన జీఓ 112 అమలును నిలిపి వేస్తూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఇటీవల హైకోర్టు ఎత్తి వేసింది. దీంతో ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెర పడనున్నది. జిల్లా వ్యాప్తంగా 33,555 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూభారతి చట్టంతో సాదాబైనామాలకు మార్గం సుగమమైంది. గత ప్రభుత్వం రెవెన్యూ చట్టంలో మార్పులు చేసి భూప్రక్షాళన చేపట్టి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. సాదాబైనామాల్లో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఆ మేరకు జిల్లాలో 33,555 దరఖాస్తులు వచ్చాయి. ధరణి పోర్టల్‌లో సాదాబైనామాల పరిష్కారానికి ఆప్షన్ లేకపోవడంతో దాదాపు అయిదేళ్లగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ పోర్టల్‌తో అనేక మంది రైతులు రికార్డుల్లో పేర్లు, భూ విస్తీర్ణం, సర్వే నంబర్లు తప్పుగా నమోదై వాటి సవరణకు కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయినా వారి సమస్యలు పరిష్కారం కాలేదు. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలోకి విసిరి వేస్తామని ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మేరకు ప్రభుత్వం

(మిగతా 8వ పేజీలో)

జిల్లాలో దరఖాస్తులు ఇలా...

2014 జూన్ 2వ తేదీలోపు సాదా బైనామాల ద్వారా భూములను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోలేని వారి భూములను ఆర్‌ఓఆర్ చేసి పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసేందుకు ప్రభుత్వం 2020 అక్టోబరు 1 నుంచి 31వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నవంబరు 10వ తేదీ వరకు పొడిగించింది. మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా 33,555 దరఖాస్తులు వచ్చాయి.

మండలం	దరఖాస్తు
అంతర్గాం	908
పాలకుర్తి	1642
ధర్మారం	2284
ఎలిగేడు	1215
కమాన్‌పూర్	532
రామగుండం	412
రామగిరి	1213
జూలపల్లి	1230
ముత్తారం	2834
కాల్వశ్రీరాంపూర్	5670
ఓదెల	1557
పెద్దపల్లి	5939
మంథని	4563
సుల్తానాబాద్	3556

దరఖాస్తులు వచ్చాయి.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రం ఇస్తున్న మాజీ చైర్ పర్సన్

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మర్కాజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు రఫీక్ ఉల్‌ఖాన్ ఆధ్వర్యంలో ఎంబీ గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పుర స్కరించుకుని చేసిన కార్యక్రమంలో పలువురు ముస్లింలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ దాసరి మమత రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ ప్రతాలు అందించి అభినందించారు.

నేడు అనంత పద్మనాభస్వామి వ్రతం

- నీరుకుల్లలో ప్రత్యేక పూజలు
- ఏర్పాట్లు చేస్తున్న దేవాదాయశాఖ అధికారులు

7


కొలువైన రంగనాథుడు

జీఎస్‌టీ తగ్గింపుపై...

- మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ తగ్గింపుపై మార్కండేయ కాలనీలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ జీఎస్‌టీ సంస్కరణలు సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, వ్యాపార వర్గాలకు ఊరటనిస్తున్నాయన్నారు. ఊరగొండ అపర్ణ, మెరుగు శ్రీనివాస్, అందె రాజ్‌కుమార్ చారి, కందుల పోచం, జక్కన బాలు, సమ్మయ్య, రాజలక్ష్మి, సిలారపు కళ్యాణ్, వంశీ, సాయి, కృష్ణ, శివ, కర్నాకర్, దివ్యా, స్వాన్సి, ప్రిన్సి, భాగ్య, వరలక్ష్మిపాల్గొన్నారు.

సుల్తానాబాద్ : వస్తువులపై జీఎస్టీ తగ్గిం చడాన్ని హర్షిస్తూ బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ప్రధానిమోదీ చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల కోసం పలు నిత్యావసర వస్తువులు, వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. నాయకులు సొదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, చాతరాజు రమేష్, ఎల్లెంకి రాజు, ఏగో లపు శ్రీనివాస్, కొల్లూరి సంతోష్ కుమార్, ఊషన అన్వేష్, గుడ్ల వెంకటేష్, గజభీంకార్ పవన్, మల్క భాగ్యలక్ష్మి, మాటూరి లత పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు


ఖనిలో క్షీరాభిషేకం చేస్తున్న కందుల సంధ్యారాణి, నాయకులు

పాము కాటుతో బాలిక మృతి


దీప్తిక(ఫైల్)

చొప్పదండి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుగట్ట గ్రామంలో పాము కాటుతో బాలిక మృతిచెందింది. గ్రామానికి చెందిన గర్వంద దీప్తిక(12) చొప్పదండిలోని ఒక ప్రైవేట్‌పాఠశాలలో 7వతరగతి చదువుతోంది. శుక్రవారం గ్రామంలో తన తండ్రి నడపుతున్న కిరాణ దుకాణంలో ఉండగా గర్వంద దీప్తికను పాము కుడికాలి మడమపై కాటువేసింది. పక్కనే ఉన్న పెద్దకూతురు దర్శిక చూసి ఎదురింట్లో ఉన్న వారి బాబాయ్ సంతోష్‌కి తెలిపింది. వెంటనే సంతోష్ వచ్చి చూసి తన నగునూరులోని ప్రతిమ హాస్పిటల్‌కు తరలించగా చికిత్సపొందుతూ దీప్తిక మరణించింది. తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చెరువులో గల్లంతైన అనిల్ మృతదేహం లభ్యం


అనిల్(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందిల్లశివారులో చెరువులో గల్లంతైన దబ్బేట అనిల్(30) మృతదేహం లభించింది. గురువారం దబ్బేట రాధ అంత్యక్రియలకు హాజరైన అనిల్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. రాత్రి వరకు జాలర్లు గాలించినా ఆచూకీ లభించ లేదు. శుక్రవారం ఉదయం చెరువులో మరో సారి గాలించగా ఆయన మృతదేహం కనిపించింది. ఎస్‌ఐ వెంకటేష్, తహసీల్దార్ జగదీష్‌రావు పర్యవేక్షణలో అనిల్ శవాన్ని చెరువు నుంచి బయటకు తీసి, పంచనామా చేసి కుటుంబ సభ్యులకు అందించారు. మృతునికిభార్య ఉమతోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కూనారం-పెద్దరాత్‌పల్లికి తారు రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనారం నుంచి పెద్దరాత్‌పల్లి చెంచుకాలనీ వరకు తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రూ.10కోట్లు మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తెలిపారు. గతంలో రహదారి నిర్మాణానికి సర్వే జరిగినా నిధులు మంజూరు కాలేదు. ఎమ్మెల్యే చొరవతో నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువస్తున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్ల సమ్మె విజయవంతం

ఎలిగేడు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రేషన్ డీలర్ల ఒక రోజు సమ్మె విజయవంతమైందని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సంకనపల్లి రాజయ్య, జిల్లా నాయకులు వేల్పూరి అశోక్ రావు తెలిపారు. రోజు రోజుకి రేషన్‌దుకాణాల అద్దెలు, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్, హమాలీ చార్జీలు, గుమస్తాల చార్జీలు పెరిగి డీలర్లకు భారంగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5వేలు, కమీషన్ పెంపు హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు దాటినా ఇప్పటివరకు డీలర్ల సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ఐదునెలల కమీషన్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. నాయకులు శంకర్, రమాదేవి, ఐట్ల శ్రీనివాస్, పుల్యాల సరిత, రవీందర్ రెడ్డి, సువర్ణ, రాజమ్మ, తిరుపతి తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

రేపు సంపూర్ణ చంద్ర గ్రహణం

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : బాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనుంది. ఇది దేశమంతటా స్పష్టంగా కనిపిస్తుంది. రాత్రి 10 గంటలకు స్పర్శకాలంతో ప్రారంభమై అర్ధరాత్రి 1-26 గంటలకు పూర్తి కానుంది. పూర్తి గ్రహణ పుణ్య కాలం 3-29 గంటలు కాగా, సంపూర్ణ చంద్ర గ్రహణ బింబ దర్శనకాలం 1-22 గంటలు. మధ్యాహ్నం ఒంటిగంట వరకే భోజనాలు పూర్తి చేసుకోవాలని, ఉదయం పూజల అనంతరం ఆలయాలు మూసివేయాలని, తిరిగి సోమవారం సుప్రభాత సేవ, పూజలకు ముందు ఆలయాలను శుద్ధిచేసి సంప్రోక్షణ జరుపాలని స్థానిక పండితులు చెబుతున్నారు. వృద్ధులు, పిల్లలు, షుగర్ వంటి రోగగ్రస్తులు, గర్భిణులు మాత్రం ఆదివారం సాయంత్రం 5 గంటల లోపు అల్పాహారం చేయవచ్చని, చేతనైన వారు గ్రహణ పట్టు, విడుపు స్నానాలు ఆచరించాలని పేర్కొంటున్నారు. పౌర్ణమి నాడు పితృ కార్యాలు ఆచరించవచ్చని, గర్భిణులు ఇళ్లలో ఉండి తమ పనులు చేసుకోవచ్చని తెలిపారు.

మోడల్ స్కూల్ వరకు.. బస్సు నడిపించరూ..

● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● నిత్యం అర కిలోమీటరు కాలి నడక

కొడిమ్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యను అభ్యసిస్తారు. వేములవాడ నుంచి వచ్చే రెగ్యులర్ ఆర్టీసీబస్సుల్లో నిత్యం మండలంలోని తిప్పయ్యపల్లి, నల్లగొండ, చెప్యాల, రామకిష్టాపూర్ గ్రామలకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు మోడల్‌స్కూల్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. మండలంలోని పూడూర్, గౌరాపూర్, అప్పారావుపేట, ఆరెపల్లి గ్రామాలకు చెందిన సుమారు 50 విద్యార్థులు ఆటోలలో మోడల్ స్కూల్‌కు చేరుకుంటారు. మండలంలోని సూరంపేట, దమ్మయ్యపేట, శనివారంపేట, హిమ్మతురావుపేట, రాంసాగర్, డబ్బుతిమ్మయ్యపల్లి, చింతల్లపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు కూడా ప్రైవేటు వాహనాల్లో పాఠశాలకు వస్తుంటారు. ఆటోలలో స్కూల్‌కు రావాలంటే ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి పాఠశాలకు రాలేకపోతున్నామని పేర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు నడపక పోవటంతో విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థులు రెగ్యులర్ బస్సులలో వచ్చి ఫారెస్టు ఆఫీసు నుంచి వ్యయప్రయాలతో సుమారు అర కిలోమీటరు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నారు. సాయంత్రం స్కూల్ నుంచి ఫారెస్టు ఆఫీసు వరకు విద్యార్థులు నడిచి వెళ్లి బస్సులో తమ గ్రామాలకు వెళ్తుంటారు. గతంలో మోడల్ స్కూల్ బస్సును వరకు నడిపిన ఆర్టీసీ అధికారులు ఇప్పుడు నడపక పోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. మోడల్ స్కూల్ వరకు ఆర్టీ బస్సు నడిపే విధంగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఫారెస్టు ఆఫీసు వద్ద బస్సు దిగిన విద్యార్థులు


మోడల్ స్కూల్‌కు నడుచుకుంటు వెళుతున్న విద్యార్థులు

మోడల్ స్కూల్ వరకు బస్సు నడపాలి

బోగ రాకేష్, బీజేపీ నాయకుడు



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలి. మోడల్ స్కూల్‌కు ప్రత్యేకంగా బస్సు కేటాయించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వస్తున్నారు. ఆటోలలో, ఇతర ప్రైవేటు వాహనాల్లో వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలి.

మద్యం బాటిళ్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌రూరల్ మండలం బొమ్మకల్‌శివారులోని ఓఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా గురు,శుక్రవారాల్లో మద్యం విక్రయాలను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బొమ్మకల్ శివారులోని అశ్వత్థామ ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. రూ.10వేల విలువైన 56 మద్యం బాటిళ్ల పట్టుకున్నారు. మద్యం సీజ్ చేసినట్లు, నిందితుడు బెజ్జంకి శివ శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం తాడురు గ్రామంలో పోలీసులు బెల్ట్‌షాప్‌పై దాడి నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఉపేంద్రచారి తెలిపారు. శుక్రవారం రాత్రి ఎస్‌ఐ తన సిబ్బందితో దాడి చేసి బెల్ట్‌షాప్ నిర్వహకుడు చర్లపల్లి అమరేందర్‌పై కేసు నమోదుచేసి రూ.7700 మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయనతెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలంలోని గద్దపాక వాగు నుంచి ఇసుకరవాణా చేస్తుండగా కాచాపూర్ గ్రామశివారులో పట్టుకున్నామన్నారు. అక్రమంగా తరలిస్తుండడంతో ఇసుకట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలని నిరసన

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌పట్టణంలోని ఏరియాఆస్పత్రి ఎదుట శుక్రవారం పెండింగ్‌లో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరునెలలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పెడితే చర్యలు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో నిరాధారమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఇనుగాల రాములు అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీసర్పంచ్ మాదాసు సతీష్‌లు తనభూమిని ఇతరులకు మార్పిడి చేశారని ఫ్లకార్డుతో నిరసన వ్యక్తంచేశాడు. ఈవిషయమై మాజీ సర్పంచ్ ఫిర్యాదుచేయగా విచారణ జరిపిన రాములును ఎస్‌ఐ తహసీల్దార్ జగదీశ్వర్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

వినాయక నిమజ్జన వేడుకల్లో ఘర్షణ

● నలుగురిపై కేసు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకల్లో చోటు చేసుకున్న ఘర్షణలో అదే గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణ, విజయ్, కొమిరె అరవింద్, సుభాష్‌పై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న వేడుకల్లో యువకులు గొడవకు దిగారని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ వివరించారు.

ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు

గంగాధర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గంగాధర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రెండు సాధారణ ప్రసవాలు జరిపినట్లు వైద్యాధికారి శ్వేత తెలిపారు. టీ రవళి, జమున ప్రసవానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యాధికారి ఇద్దరికి సాధారణ ప్రసవాలు జరపగా రవళికి కూతురు, జమునకు బాబు జన్మించారు. తల్లీ,బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

ఇందిరానగర్‌లో పరస్పర దాడులు

● వినాయక మండపానికి కారు ఢీకొనడంతో తలెత్తిన వివాదం

● పోలీసులకు ఇరువర్గాల ఫిర్యాదు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపానికి కారు ఢీకొనడంతో తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి తంగళ్లపల్లి మండలం ఇందిరనగర్‌లో వినాయక మండపానికి కరుణాకర్ అనే వ్యక్తి కారు ఢీకొనడంతో వివాదం తలెత్తింది. ఇందిరనగర్‌కు చెందిన శ్యాం అనేవ్యక్తి జోక్యం చేసుకుని మందలించడంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది. అర్ధరాత్రి కరుణాకర్ మరో ఇద్దరు వ్యక్తులతో అక్కడికి చేరుకొని గొడవ పడడంతో ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటున్న క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పంపించివేశారు. శుక్రవారం తెల్లవారు జామున మరోమారు సుమారు 20 మంది ఇందిరనగర్‌కు చేరుకొని శ్యాం ఇంటిపై దాడికి దిగారు. శ్యాం ఇంట్లో లేకపోవడంతో అదే వీధిలో ఉన్న మరోవ్యక్తిపై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై శ్యాం భార్య శ్రీలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కరుణాకర్, సూర హరీష్, మంగల నర్సింహ, మంగళ ప్రసాద్, దండుగుల రామకృష్ణ, గుంజె రంగయ్య, జలపతి చింటు, జలపతి కుమార్‌లతో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఉపేంద్రచారి తెలిపారు. అలాగే శ్యాం తనపై సీసాతో దాడిచేసి చంపుతామని బెదిరించాడని పోతుగంటి కరుణకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శ్యాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


సంఘటనపై విచారిస్తున్న ఎస్సై ఉపేంద్రచారి

ఆర్‌ఎంపీ ఇంటి ఎదుట బాధితుల ఆందోళన


ఆర్‌ఎంపీ వైద్యుడి ఇంటి ఎదుట బైఠాయించిన బాధితులు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎంపీ వైద్యంతోనే ఆంజనేయులు మృతిచెందాడని బంధువులు, కుటుంబ సభ్యులు శుక్రవారం వైద్యుడి ఇంటి ఎదుట బైఠాయించారు. మండలంలోని చీకురాయి గ్రామానికి చెందిన మొండెద్దుల ఆంజనేయులు జ్వరం రావడంతో గతనెల 25న ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లాడు. అతడు ఇంజక్షన్ వికటించి మృతిచెందాడని బంధవులు ఆరోపిస్తున్నారు. పదిరోజుల అనంతరం మృతుడి కుటుంబసభ్యులు ఆర్‌ఎంపీ ఇంటిఎదుట ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి రూరల్ పోలీసులు చేరుకొని విచారణ చేపడుతున్నారు.

సైబర్ క్రైమ్స్ నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

రామడుగు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): 'సరైన అవగాహనతోనే సైబర్ క్రైమ్స్ నివారణ' అనే పోస్టర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన సైబర్ సత్యాగ్రహ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ యువజన అవార్డుగ్రహీత గజ్జె అశోక్ రూపొందించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లాకార్యదర్శి వేముండ్ల కుమార్, జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల నర్సయ్య, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, అజయ్ జేరిపోతులు, వెంకటేశ్ జేరిపోతుల, సతీష్ జేరిపోతుల, చందు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు


కోతుల దాడిలో గాయపడిన సారయ్య

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని పోచమ్మవాడలో ఓవ్యక్తిపై శుక్రవారం కోతుల దాడిచేసి గాయపరిచాయి. తాళ్లపల్లి సారయ్య అనేవ్యక్తి ఇంటి ఎదుట నిలుచోని ఉండగా, ఒకేసారిగా కోతులు దాడిచేసి కరిచాయి. దీంతో సారయ్యకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం అతన్ని హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. హుజూరాబాద్ పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ ఎక్కువ అవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడు తున్నారు. మున్సిపల్ అధికారులు కోతులను పట్టి దూరంగా వదిలిపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగర శివారు తీగలగుట్టపల్లి నుంచి వల్లంపహాడ్‌కు వెళ్లే దారిలో మూల మలుపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. హెచ్చరికబోర్డులు, కంచెను ఏర్పాటు చేయక పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని, సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు.


మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మత్తు మందు చల్లి చోరీకి యత్నం

● ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మత్తు మందు చల్లి చోరీకి యత్నించిన ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు. ఘటన వివరాలను రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. పెద్దపల్లిజిల్లా ఓదెల మండలం నాంసానిపల్లికి చెందిన నగావత్‌సరోజ అనా రోగ్యంతో గురువారం సాయంత్రం కరీంనగర్ శివారులోని చల్మెడ ఆస్పత్రికి చికిత్సకోసం వచ్చింది. మూత్రశాల ఎక్కడని అక్కడే పక్కన బురఖాలో ఉన్న ఇద్దరిని అడిగింది. దారి చూపించిన ఆ ఇద్దరు వెంటే వెళ్లారు. సరోజ ముఖంపై మత్తు మందు స్ప్రే చేశారు. ఆమె కిందపడిపోగానే మెడలోని బంగారు పుస్తెలతాడును తెంపేందుకు ప్రయత్నించారు. ఇంతలోనే సరోజ మేలుకొని పెద్దగా అరవడంతో అక్కడినుంచి పరార య్యారు. దీనిపై బాధితురాలు కరీంనగర్‌రూరల్ పోలీసుల కు ఫిర్యాదు చేసింది. నిందితుల కోసం గాలిస్తుండగా శుక్రవారం ఉదయం బొమ్మకల్ శివారులోని కోకోకోలా దాబాసమీపంలో బురఖా ధరించిన ఇద్దరు అనుమానాస్పదంగా తిరుగు తున్నట్లు స్థానికులద్వారా సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకొని వారినిఅరెస్టు చేశారు. వారిలో ఒకమగ వ్యక్తి బురఖా ధరించి ఉండడంతో పోలీసులు ఖంగు తిన్నారు. ఇద్దరిని విచారించగా సిరిసిల్లకు చెందిన ఎండీ మీరాజున్నీసా(39), చిప్ప సాయినాథ్(24) గా వెల్లడైంది. వారినుంచి మత్తుమందు స్ప్రే, 2సెల్‌ఫోన్‌లు, 3,800 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకున్న సీఐ నిరం జన్‌రెడ్డి, సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు. చల్మెడ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించి నట్లు సమాచారం.

● టీవీలో క్రైం పోర్టల్ సీరియల్ చూసి...

టీవీలో ఓక్రైంపోర్టల్ సీరియల్‌లో మహిళపై మత్తు మందు స్ప్రేచేసి స్పృహ కోల్పోగానే ఆమె ఒంటిపై బంగారం చోరీ చేసిన ఘటనను చూసి ఆదే మాదిరిగా ప్రయత్నించినట్లు నిందితురాలు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సీఐ తెలిపారు. గతంలో ఇదే ఆసుపత్రిలో ఒకసారి ప్రయత్నించగా సాధ్యంకాలేదని, రెండోసారి చేసి పోలీసులకు పట్టుబడిందని పేర్కొన్నారు. మత్తుమందుతో స్ప్రేచేసి దొంగతనాలు సులువుగా చేయవచ్చని భావించిన నిందితురాలు తన ఇంటి పక్కనే ఉంటున్న సాయినాథ్‌తో చోరీకి పథకం రచించినట్లు తెలిపారు.


నిందితులను అరెస్టు చూపుతున్న కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి

రైతుపై కేసు నమోదు

● రాణాకు తరలివెళ్లిన రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రైతు మానుక లక్ష్మణ్‌పై స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు శుక్రవారం తెలిపారు. వారి కథనం మేరకు.. ఈనెల 4న యూరియా కోసం స్థానిక ప్యాక్స్ ఆధ్వర్యంలోని గోదాం వద్దకు రైతు లక్ష్మణ్ వెళ్లాడు. అక్కడ భారీసంఖ్యలో రైతులు బారులు తీరారు. దాంతో సహనం కోల్పోయిన రైతు లక్ష్మణ్ సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అదేరోజు రాత్రి కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ నిమిత్తం శుక్రవారం రైతు లక్ష్మణ్ ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆయనకు మద్దతుగా రాణాకు తరలివెళ్లారు. అధికసంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. యూరియా సరఫరా కావడం లేదని ఆవేశంలో మాట్లాడితే రైతుపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం అన్యాయమన్నారు. రైతుపై కేసు నమోదు చేయడం సరికాదని వాపోయారు. ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా..? అని వాగ్వాదానికి దిగారు. పోలీసులు సర్ది చెప్పడంతో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు వెనుదిరిగారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు రైతులతో కలిసి విలేకరుతో మాట్లాడారు. సకాలంలో యూరియా అందక రైతు లక్ష్మణ్ తన ఆవేదనను వెళ్లబోసుకుంటే కేసు నమోదుచేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తోందని మండి పడ్డారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, నాయకులు పర్శరాములు, నర్సింహారెడ్డి, రాజం, రమేశ్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.


పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

మనస్తాపంతో బాలుడి ఆత్మహత్య

మెట్‌పల్లిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హన్‌మాన్ నగర్‌లోని వినాయక మండపం వద్ద యూత్ సభ్యుల మధ్య జరిగిన చిన్న గొడవలో మనస్తాపానికి గురైన కాలనీకి చెందిన కైరకొండ మనోజ్ (15) అనే బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రోజున నిమజ్జన ఉత్సవానికి సంబంధించి డబ్బులు విషయంలో మనస్పర్థలు రాగా బాలుడు నింద భరించలేక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి.

రైతుల చేతిలో కొండచిలువ హతం


చనిపోయిన కొండచిలువ

ఇల్లంతకుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో వ్యవసాయ పొలాల మధ్య కనిపించిన కొండచిలువను గ్రామస్థులు కొట్టిచంపారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. దర్శనం కొమురయ్య అనే రైతు శుక్రవారం తన వ్యవసాయ బావివద్దకు వెళ్లాడు. వరిచేనులో బాగా కదిలిక అనిపించడంతో చూడగా కొండచిలువ కనిపించింది. దీనితో తోటి రైతులకు చెప్పడంతో వారంతా ఏకమై కొండచిలువను కొట్టిచంపారు. గ్రామంలోని వ్యవసాయ బావుల వద్దకు ఇటీవల కొండచిలువలు తరచూ వస్తున్నాయని రైతులు పేర్కొన్నారు.

పెద్దాపూర్ గ్రామైక్య సంఘం మహిళకు అరుదైన గుర్తింపు

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న విజయ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న విజయ

జూలపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి నర్సింహస్వామి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు దొమ్మటి విజయ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసపత్రాన్ని అందుకొన్నారు. సంఘం అభివృద్ధికి చేస్తున్న విశేష కృషిని గుర్తించిన అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో సీఎం విజయను అభినందిస్తూ ప్రశంసపత్రాన్ని అందజేశారు. మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, అధికారులు ఏపీఎం సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

విఘ్నేశ్వరుడికి మహానైవేద్యం

సిరిసిల్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడికి మహానైవేద్యాల (బోగాలు)ను సమర్పించారు. శుక్రవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యాకపరమేశ్వరీ ఆలయం, పెద్దబజార్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి దాదాపు 300పైగా రకాలతో నైవేద్యాలను సమర్పించారు. మహిళలు కూరగాయలు, స్వీట్లతో తయారుచేసిన వినాయక ఆకృతులు ఆకర్షించాయి.



వినాయకుడికి సమర్పించిన మహానైవేద్యం

బాల సాహితీవేత్త 'కందేపి'కి పురస్కారం



రాణి ప్రసాద్ పురస్కారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్

సిరిసిల్ల సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లకు చెందిన బాలసాహితీవేత్త డాక్టర్ కందేపి రాణిప్రసాద్‌ను ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో కృష్ణా జిల్లా రచయితల సంఘం, మండలి వెంకటకృష్ణారావు శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించారు. డాక్టర్ రాణిప్రసాద్ సాహిత్యంతో పాటు విద్యారంగంలో చేస్తున్న విశేష కృషికి పురస్కారాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ వీఎస్‌రావులు అందించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్, కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

కొండగట్టులో కేరళ ఐఎఫ్‌ఎస్ అధికారి

మల్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్ర ఐఎఫ్‌ఎస్ అధికారి వేలూరి నరేంద్రనాథ్ శుక్రవారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలుకగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అంజనేయస్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. తెలంగాణ సీఎంవో సెక్యూరిటీ వింగ్ అధికారి వాసుదేవరెడ్డి శుక్రవారం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.



ఆలయంలో కుటుంబ సభ్యులతో ఐఎఫ్‌ఎస్ అధికారి

నిలకడగా ఎల్‌ఎండీ నీటిమట్టం

దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల

తిమ్మాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలో నీటిమట్టం నిలకడగా కొనసాగుతోంది. ఎల్‌ఎండీ పూర్తి స్థాయి నీటి మట్టం 24.034టీఎంసీలు కాగా శుక్రవారం రాత్రి 22.707 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 3వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా మిషన్‌భగీరథ, ఆవిరిరూపంలో 305 క్యూసెక్కులు మొత్తం 3305క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లో వెలుతోంది. అదేవిధంగా ఎగువ కాకతీయకాలువ ద్వారా నుంచి 1400 క్యూసెక్కులు, మిడ్‌మానేరు నుంచి 1000 క్యూసెక్కులు, మోయతుమ్మెద వాగు నుంచి 905క్యూసెక్కులు మొత్తం 3305 క్యూసెక్కులు ఎల్‌ఎండీలోకి ఇన్‌ఫ్లో వస్తోంది.

శ్రీరాంసాగర్‌కు తగ్గిన వరద

జగిత్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు శుక్రవారం తగ్గింది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 70,188 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా తొమ్మిది గేట్లు ఎత్తి 24,950 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి వదులుతున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 76.104 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నాలుగు పంపుల ద్వారా నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.93టీఎంసీలకు నీరు చేరుకుంది. మధ్యమానేరు ద్వారా 12800 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయక సాగర్‌కు 9900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మిడ్ మానేరుకు కొనసాగుతున్న ఇన్ ఫ్లో

బోయినపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర జలాశయనికి (మిడ్ మానేరు) ప్రాజెక్టు శుక్రవారం 14 600 ఇన్‌ఫ్లో కొసాగుతోంది. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 14000 క్యూసెక్కులు మానేరు, మూలవాగు ద్వారా 600 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి దిగువ ఉన్న ఎల్‌ఎండీ ప్రాజెక్టుకు ఒక గేట్ ద్వారా వెయ్యి క్యూసెక్కులు, ప్యాకేజీ 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 12800 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 317.48 ఉంది. నిలువ సామర్థ్యం 27.55 టీఎంసీలకు 26.221 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది.

పారిశుధ్య కార్మికుడికి గాయాలు

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌లో నిమజ్జన ఏర్పాట్లలో ఉన్న మురారి అనే పారిశుధ్య కార్మికుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మురారి స్కూటీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

నేడు అనంత పద్మనాభస్వామి వ్రతం

ఏర్పాట్లు చేస్తున్న దేవాదాయశాఖ అధికారులు

సుల్తానాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభ స్వామి వ్రతానికి భక్తులు సన్నద్ధమవుతున్నారు. యేటా బాధ్రపద శుక్ల చతుర్థశి రోజు జరుపుకునే వ్రతం అనంత చతుర్థశి వ్రతం, అనంత పద్మనాభ వ్రతంగా పిలుస్తారు. ఈ వ్రతాన్ని శనివారం జరుపుకోనున్నారు. మానవులు తనను అనంత సంసార సంద్రంలో నుంచి ఉద్ధరించమని అనంత పద్మనాభుడిని వేడుకుంటారు. అలా వేడుకొంటూ చేసే వ్రతమే అనంత పద్మనాభస్వామి వ్రతం. అనంతుడు అంటే ఆదిశేషుడు. విష్ణువునకు అనంత శయనుడు అని పేరు. కాలానికి, ఆదిశేషుడికి, విష్ణువునకు అవినాభావ సంబంధాన్ని తెలిపే ఈ వ్రతం ఎందరికో ఆరాధ్యంగా మారింది.

నీరుకుల్లలో ప్రత్యేక పూజలు

నీరుకుల్లలోని భూ నీలసమేత రంగనాయక స్వామి ఆలయంలో శనివారం పద్మనాభస్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. ఈ వ్రతాలకు దేవాదాయ శాఖతోపాటు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా నీరుకుల్లలోని మానేటి రంగనాయక స్వామి ఆలయంలో అనంత పద్మనాభ వ్రతాలు జరుపుకుంటున్నారు. ఇక్కడ వ్రతాలు జరుపుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు సరిహద్దు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఇక్కడికి వస్తారు. రంగనాయక స్వామి వారు శయనించిన విగ్రహరూపకంగా ఉంటే, కేరళలోని అనంత పద్మనాభ స్వామి వారిని పోలిన విధంగా స్వామి ఇక్కడ భక్తులకు దర్శనం ఇస్తారు. మానేటి నది ఒడ్డున స్వయంభూగా వెలసి మానేటి రంగనాథుడిగా ప్రసిద్ధి చెంది పూజలందుకుంటున్నాడు. శనివారం చతుర్థశి ఉదయం 6.30 నుంచి అనంత పద్మనాభ వ్రతం, కోటి వత్తుల నోము నిర్వహిస్తున్నారు. భక్తులకు అల్పాహారం, అన్న దానం ఏర్పాటు చేస్తున్నారు. వ్రతాలు అనంతరం భక్తులు పెద్ద మట్టి పాత్రతో కూడిన ప్రమిదలో కోటి వత్తులు వేసి నెయ్యితో వెలిగిస్తారు. వ్రతం సందర్భంగా స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించడం, ధానధర్మాలు చేస్తారు. భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో శంకర్ తెలిపారు.



శ్రీభూనీల సమేత రంగనాయక స్వామి ఆలయం

రాళ్లవాగు కుడికాలువ గండి పూడ్చివేత



గండికి మరమ్మతు చేస్తున్న రైతులు

కథలాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూషణరావుపేట శివారులో ఉన్న రాళ్ళవాగు కుడికాలువకు ఇటీవల వర్షాలకు గండి పడి నీరంతా వృధాగా పోతున్న నేపథ్యంలో రైతులు మరమ్మతులు చేపట్టారు. గతంలో ఇప్పటికే ఈ ప్రాంతంలో నాలుగుసార్లు గండిపడి ప్రాజెక్ట్ నుంచి వచ్చే నీరు వాగులోకి పడి పోతోంది. దీంతో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందే పరిస్థితి లేకుండా పోయింది. ఈ క్రమంలో గండిని పూడ్చుకునేందుకు రైతులు ముందుకు వచ్చారు. శుక్రవారం విరాళాలు పోగు చేసుకుని ట్రాక్టర్లతో మట్టి పోసుకుని గండిని పూడ్చి వేశారు. తరచూ గండిపడి ఇబ్బందికరంగా మారుతున్నందున రాయితో తెట్టె ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గండిపడ్డ ప్రదేశాన్ని కమ్మర్ పల్లి ఇరిగేషన్ డీఈఈ, ఏఈలు పరిశీలించగా ప్రకృతి వైపరీత్యాలు, వరదల నష్టం కింద కొంత నిధులు కేటాయించాలని రైతులు కోరారు.

గులాం చెరువు బుంగ..

గంభీరావుపేట: మండలంలోని ముస్తాఫనగర్ పరిధిలోని గులాం చెరువు బుంగను శుక్రవారం పూడ్చి వేశారు. తూం భాగంలో బుంగ పడి నీరు వృధాగా పోతోంది. ఈ విషయమై రైతులు ఇరిగేషన్ అధికారులకు చెప్పడంతో ఎమర్జెన్సీ మరమ్మతులకు నిధులు లేవని చెప్పడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు శివంది దేవందర్ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జేసీబీని పంపించగా బుంగను పూడ్చి వేశారు. రైతులు రాజం, దేవయ్య, నాగరాజు, స్వామి, తిరుపతి, రాజలింగం, నాయకులు విష్ణు ఉన్నారు.

పింఛన్‌లు పెంచేంత వరకు ఉద్యమిస్తాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ



గంగాధరలో మాట్లాడుతున్న మంద క్రిష్ణ మాదిగ

మానకొండూర్/గంగాధర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వికలాంగులకు, చేయూత పెన్షన్‌దారులకు కొత్త పింఛన్‌లు పెంచేంత వరకు రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మానకొండూర్, గంగాధరలో నియోజకవర్గ పింఛన్‌దారులతో శుక్రవారం మహాగర్జన సన్నాహక సదస్సు జరిగింది. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని పింఛన్‌దారులందరికి పింఛన్‌లు పెంచుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చాడని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటై 21నెలలు దాటినా పింఛన్‌లను పెంచక పెన్షన్‌దారులను సీఎం మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలోని మండలాలు, జిల్లాలు, అన్ని రోడ్లపై పైకి వికలాంగులు, చేయూత పెన్షన్‌దారులకు పెంచేంత వరకు ధర్నాలు, దిగ్బంధాలు, రాస్తారోకోలు చేసి పింఛన్ సాధించుకుందామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కపల్లి పౌల్, ఎనగందుల శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, సుదర్శన్, గంగాదరలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, చిలుముల రాజయ్య, వికలాంగులు, చేయూత పింఛన్‌దారులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకులకు అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న డాక్టర్ కోడూరి శ్రీవాణి, డాక్టర్ కాంపల్లి అర్జున్, భరత్‌రెడ్డి

గణేశ్‌నగర్/ఎలిగేడు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన జిల్లా వాసులు అవార్డులు అందుకున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ కోడూరి శ్రీవాణికి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక శిల్పారామంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా, ఎమ్మెల్సీ పి. శ్రీపాల్‌రెడ్డి, ఎస్‌యూ వైస్ చాన్సలర్ ప్రొఫె సర్ ఉమేష్ కుమార్ అవార్డు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, వీసీ ఓఎస్‌డీ డాక్టర్ హరికాంత్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకున్న కాంపల్లి అర్జున్

కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో వాణిజ్య విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వ ర్తిస్తున్న డాక్టర్ కాంపల్లి అర్జున్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, అకడమిక్స్ గైడెన్స్ ఆఫీసర్ బాల భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, జీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యుడు బ్రిజేష్ అభినందనలు తెలిపారు.

భరత్‌రెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ప్రదానం

మంథని, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గీట్ల భరత్‌రెడ్డి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును హైదరాబాద్‌లో విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన చేతుల మీదుగా శుక్ర వారం అందుకున్నారు. శిల్పా కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. భరత్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సాయుధ పోరాట ఉత్సవాలు విజయవంతం చేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

కోరుట్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతు సాయుధ పోరాట ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సి ప్రభాకర్ భవనంలో జిల్లా కార్యదర్శి ములుగురి హన్మంత్ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమవేశానికి చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలను నిర్వహించాలన్నారు. పట్టణాలతో పాటు గ్రామ గ్రామాన సీపీఐ జెండాలను ఎగరవేయాలని సూచించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది అమరుల య్యారని గుర్తు చేశారు. అంతకు ముందు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఎరుగు రాల భూమేశ్వర్, వెన్న సురేష్, ఎర్రదండి భూమయ్య, మహ్మద్ మౌలానా, ఎండీ ముక్రం, మహ్మద్ ఉస్మాన్, కొక్కుల శాంత, అన్నం రాధా, మాడిశెట్టి కిరణ్, కొండ రాజయ్య, సనిగారపు ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా జగ్గనిఒర్రె

- వర్షాలకు కూలుతున్న రక్షణగోడ
- ఆందోళనలో స్థానికులు



ప్రమాదకరంగా మారిన జగ్గనిఒర్రె

మల్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మల్యాలోని జగ్గనిఒర్రె ప్రమాదకరంగా మారింది. వర్షాలకు ఒర్రె రక్షణ గోడ కూలుతుండడంతో స్థానికు లు ఆందోళన చెందుతున్నారు. ఒర్రెగడ్డ ప్రాంతం నుంచి హనుమాన్ ఆలయం వరకు శిథిలమైంది. దీంతో భారీ వర్షాలకు ఒర్రె మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. ఇప్పటికే ఈ కాలువ అభివృద్ధి చేయాలనే డిమాండ్ ఏళ్లుగా ఉండగా కొన్నాళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పాలకులు పేర్కొన్నప్పటికీ దాని ఊసే లేకుండా పోయింది. ఈ కాలువలోనే మురుగునీరు కలుస్తుండడంతో దుర్వాసన, దోమల మధ్య స్థానికులు సహవాసం చేస్తున్నారు. తాజాగా గోడకూలి ప్రమాదకరంగా మార డంతో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



ఇటీవల వర్షాలకు కూలిన ఒర్రె రక్షణ గోడ

మరమ్మతులు చేస్తాం: శ్రీకాంత్, పంచాయతీ ఈవో, మల్యాల

జగ్గనిఒర్రెకు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. సీసీతో రక్షణగోడకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక చేయిస్తాం. కాలువలో అపరిశుభ్రత తొలగింపు చేపడుతాం. త్వరలోనే జగ్గనిఒర్రె రక్షణగోడ పనులు చేపడుతాం.

రేపు మల్లికార్జున స్వామి ఆలయం మూసివేత

ఓదెల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధి గాంచిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని 7న, ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి సదయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ఎలాంటి పూజలు ఉండవని, తిరిగి 8న, సోమవారం ఆలయంలో సంప్రోక్షణ అనంతరం ఉదయం 9 గంటలకు పునఃదర్శనం ఉంటుందని తెలిపారు.


సుల్తానాబాద్ ఊరేగింపులో మహిళల కోలాటం


నిమజ్జనంలో పాల్గొన్న డీపీవో వీరబుచ్చయ్య, భక్తులు


గోదావరి వద్ద నిమజ్జనం చేస్తున్న భక్తులు

గణపతి బొప్పా మోరియా...

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు5(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గణపతి నిమజ్జనోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనాన్ని ప్రారంభించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకవైపు మిలాద్ ఉన్ నబీ, మరోవైపు గణపతి నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగడంపై సంతోషం వ్యక్తం చేశారు. 200కుపైగా వినాయక విగ్రహాలు ఎల్లమ్మ చెరువులో నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్, మాజీ జడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజల పాల్గొన్నారు. జెండా చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థలు, మజ్జిగ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. తెనుగువాడలో ప్రతిష్ఠించిన గడ్డి గణపతిని ఘనంగా సాగనంపారు.

వంథని,(ఆంధ్రజ్యోతి): గణపతి బొప్ప మోరియా.. జై బోలో విఘ్నేశ్వర మహారాజ్‌కిజై నినాదాలతో నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. గణనాథులను చెరువులు, గోదావరి తీరంలో నిమజ్జనం చేశారు. యువతి, యువకులు నృత్యాలతో సందడి చేశారు. ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన గణనాథులను నదిలో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రమేష్, మున్సిపల్ కమిషనర్ వెంకన్నలు పర్యవేక్షించారు.


రెండు జిల్లాల గణపతుల నిమజ్జనం

కళ్యాణ్‌నగర్/మార్కండేయకాలనీ,గోదావరిఖని వంతెన నుంచి రామగుండంతోపాటు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, మందమర్రి, జైపూర్ ప్రాంతాల గణనాథులను నిమజ్జనం చేశారు. వంతెనపై 25 ప్లాట్‌ఫాంలు ఏర్పాటుచేశారు. సింగరేణి సంస్థ 4క్రేన్‌లు ఏర్పాటుచేసింది. కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ పర్యవేక్షించారు. ఆర్ఎఫ్‌సీఎల్ స్వీట్ ప్యాకెట్లను గణపతి కమిటీలకు అందించారు.


నాంసానిపల్లి బీబీ చెరువులో వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న ఈవో సదయ్య


ఖనిలో కారుపై గణనాథుడిని తీసుకెళ్తున్న భక్తులు


గోదావరిఖని బ్రిడ్జిపై నుంచి నిమజ్జనం


ఎడ్లబండిపై నిమజ్జనానికి...


యువతీ, యువకుల నృత్యాలు


గోదావరిఖని బ్రిడ్జి వద్ద చిన్నారుల పూజలు


గణనాథుడి ఊరేగింపు


మంగళహారతులతో మహిళల స్వాగతం


గోదావరి వంతెనపై పరిశీలన జరుపుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ


ఊరేగింపులో ఆకట్టుకొన్న మహారాష్ట్ర బ్యాండ్


ఎలిగేడులో వినాయకుడి ఊరేగింపు


గోదావరిఖని చౌరస్తాలో గణనాథుల ఊరేగింపు


ఊరేగింపులో డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే

సాదా బైనామాలపై ఆశలు..

(5వ పేజీ తరువాయి)

ఒక కమిటీ వేసి ధరణి పోర్టల్ ద్వారా రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి కొత్తగా భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చింది. ఈ చట్టం ద్వారా సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించేందుకు అవకాశం కల్పించింది.

● **భూ భారతితో పరిష్కారం..**

భూ భారతి చట్టంతో ధరణి వల్ల పరిష్కారం కానీ భూ సమస్యలు పరిష్కారం కానున్నాయి. కొత్త చట్టంలో సెక్షన్ 6, రూల్ 6 ప్రకారం సాదాబైనామాలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా 2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామాల ద్వారా భూమి కొనుగోలు చేసి, 12 ఏళ్లుగా స్వాధీనంలో ఉండటంతోపాటు గత ప్రభుత్వం నిర్దేశించిన గడువులో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఆర్డీవోలు నోటీసులు జారీ చేస్తారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. ఆర్డీఓ క్షేత్ర స్థాయికి వెళ్లి భూములను పరిశీలించి స్థానిక రైతుల వాంగ్మూలం తీసుకుంటారు. సాదాబైనామా నిజమా, కాదా, అనేది నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరి నుంచి అభ్యంతరాలు రాకపోతే క్రమబద్ధీకరణకు మార్గం సుగమం అవుతుంది. పట్టాదారు కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే మాత్రం విచారణ జరిపించనున్నారు. అభ్యంతరాలు వ్యక్తమైతే ఇంతకు ముందు పొలం సరిహద్దుల్లో ఉండే రైతుల వాంగ్మూలం నమోదు చేసుకుని ఫారం-8 నోటీసులు జారీ చేసి సమగ్ర విచారణ జరిపించి నిబంధనల మేరకు అర్హులకు పట్టా జారీ చేసేవారు. సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న భూమి సీలింగ్, అసైన్డ్, షెడ్యూల్డ్ ఏరియా చట్టాల పరిధిలోకి రానిది ఉంటేనే క్రమబద్ధీకరిస్తారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసిన 90 రోజుల్లోపు ఈ ప్రక్రియ అంతా పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన తర్వాత సాదా బైనామాల దరఖాస్తుల్లో కదలిక రానున్నది.

2020 అక్టోబరు 24వ తేదీన ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుక రాగా, నవంబరు 2వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. సాదాబైనామాలు పరిష్కారం కాలేదు. సాధారణంగా భూమి కొనుగోలు పద్ధతి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా జరుగుతుంది. కొనుగోలు చేసిన వ్యక్తి సదరు డాక్యుమెంటుతో రెవెన్యూ కార్యాలయం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందేవారు. అయితే గతంలో రైతులకు రిజిష్టర్డ్ డాక్యుమెంట్లపై అవగాహన లేక సాదా బైనామాలు (తెల్లకాగితం)పై ఒప్పందం చేసుకుని, భూమిని తమ స్వాధీనంలోకి తీసుకునే వారు. మోకాపై భూమిని స్వాధీన పరుచుకున్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో భూ హక్కులు ఉండేవి కావు. ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయి. ఆర్‌వోఆర్ చట్టం వచ్చిన తర్వాత సాదాబైనామాలను క్రమబద్ధీకరించారు. ధరణి వచ్చిన తర్వాత వాటికి పరిష్కారం లభించలేదు.

కాంట్రాక్టు కార్మికులకు మందులు ఇవ్వాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి ఆసుపత్రుల్లో మందులను ఇవ్వాలని ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారత్నం ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో మందులను ఇవ్వాలని కోరారు.

కొమురయ్యకు ఘననివాళి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ మాజీ ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమురయ్య వర్ధంతిని శుక్రవారం ఆర్జీ-2 పరిధిలోని గనులు, డిపార్ట్‌మెంట్లపై నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమురయ్య 4దశాబ్దాల పాటు కార్మికుల పక్షాన పోరాటం చేశాడని పేర్కొన్నారు. ఎల్ ప్రకాష్, జిగురు రవీందర్, రాజారత్నం, అన్నారావు, శ్యాంసన్, మహేందర్, రవికుమార్, రాజయ్య, రవికుమార్, శంకర్ పాల్గొన్నారు. ఓసీపీ-1 బేస్‌వర్క్‌షాప్‌ల కార్మిక సంఘాల నాయకులు కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. జూపాక రాంచందర్, తిరుపతిరావు, శ్రీనివాస్, నక్క రమేష్, తిరుపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జైబోలో గణేష్ మహరాజ్‌కీ...

కళ్యాణ్‌నగర్/మార్కండేయకాలనీ, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): జై బోలో గణేష్ మహరాజ్‌కీ... గణపతి బొప్ప మోరియా నినాదాలతో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం హోరెత్తింది. గణనాథులకు శుక్రవారం శోభాయాత్రలతో వీడ్కోలు పలికి గోదావరినదిలో నిమజ్జనం చేశారు. గణేష్ చౌక్ వద్ద గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వేలాదిగా జనం తరలివచ్చారు. యువతులు, మహిళలు నృత్యాలు, కోలాటాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మనాలి దంపతులు వివిధ ప్రాంతాల గణనాథులకు పూజలు నిర్వహించారు. లక్ష్మీనగర్‌లోని మరాఠి సంఘ్ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణేష్ చౌక్‌లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ స్వాగతం పలికి యువకులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిదుతానన్నారు. రాజకీయాలకు అతీతంగా గణేష్ నిమజ్జనాన్ని జరుపుకుంటున్నామని, యువతీ యువకులు ఆనందోత్సవాల మధ్య నిమజ్జనం జరుపుకోవడం హర్షనీయమన్నారు. యువతీ యువకులు కత్తిసాము, కర్రసాములు ప్రదర్శించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే చందర్, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, వ్యాళ్ల హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగయ్య, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. మార్వాడీ సంఘ్ ఆధ్వర్యంలో శోభాయాత్రలకు మహారాష్ట్రల నుంచి తెప్పించిన బ్యాండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాసవ్య విద్యాలయం విద్యార్థులు శివపార్వతుల, గణపతి, శివాజీ వేషధారణలతో సాం స్కృతిక ప్రదర్శన ఇచ్చారు.

పాలకుర్తి,(ఆంధ్రజ్యోతి): మండలంలో నెలకొల్పిన 106 గణపతులను నిమజ్జనం చేశారు. శోభాయాత్రల్లో మహిళలు పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. యువకులు ఏకరూప దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. ఎస్ఐ స్వామి బందోబస్తు చేపట్టారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణపతులను నిమజ్జనం చేశారు. ఎస్ఐ మధుకర్ బందోబస్తు నిర్వహించారు. శివపల్లిలో కొలువైన గణనాథుడిని ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేకపూజలు చేశారు. నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, గోపి, అనిల్ రావు పాల్గొన్నారు. గ్రామా ల్లో మండపాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. నరహరి సుధాకర్ రెడ్డి, అర్షనపెల్లి వెంకటేశ్వర్ రావు, కోరుకంటి వెంకటేశ్వర్ రావు, రమేష్‌బాబు, రాజనర్సు ఉన్నారు.


ధర్మారంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి, సుల్తానాబాద్ చెరువు వద్ద చిన్నారుల సందడి

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో గణనాథులను నిమజ్జనానికి తరలించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటం మధ్య శోభాయాత్ర సాగింది. మానేరు, హుస్సేన్ మియావాగు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎస్ఐ వెంకటేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓదెల, (ఆంధ్రజ్యోతి): మండలంలో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. పొత్కపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. లడ్డూ లు, కలశం వేలం వేశారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా సాగాయి. గుండారం రిజర్వాయర్ వద్ద ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శంకర్‌లు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. సింగరేణి క్రేన్‌లను ఏర్పా టు చేశారు. ఎస్ఐ ప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): కాలనీలో నిమజ్జన ఊరేగింపు అంగరంగవైభవంగా జరిగింది. తెలంగాణ చౌరస్తాలో ఉత్సవ సమితి సభ్యులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్యలు ఉత్సవ సమితి వేదిక వద్ద విగ్రహాలకు స్వాగతం పలికారు. జగన్నాథాచార్యులు, దావ రాజిరెడ్డి, ముత్యాల బాలయ్య, రాజు, మారెపల్లి శ్రీనివాస్, ఆకుల శశికుమార్, పాల్గొన్నారు.

రామగిరి, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణనాథుల ఊరేగించి మంథని గోదావరి, గుండారం, కల్వచర్లలోని చీమల చెరువు, బేగంపేట్‌లో మాధవరావు చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎ

జూలపల్లి,(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గణపతి ఉత్సవమూర్తులను ఆటాపాటలతో నిమజ్జనానికి తరలించారు. చెరువులు, హుస్సేనిమియావాగు, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ సనత్‌కుమార్ బందోబస్తు చర్యలు చేపట్టారు. విద్యుత్‌శాఖ ఏఈ హరీష్ సిబ్బంది పలుజాగ్రత్తలు తీసుకున్నారు.

అంతర్గాం,(ఆంధ్రజ్యోతి): గోలివాడ శివారు గోదావరి తీర ప్రాంతంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎస్ఐ వెంకటస్వామి, ఎంపీడీఓ వేణుమాధవ్, ఏఈలు రాజ్ కుమార్, శంకర్, మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

ధర్మారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గణేష్‌నగర్, హనుమాన్ బస్తీ, పెద్దమ్మవాడ, కుమ్మరివాడ, జక్కన్నపల్లిలో గణపతి మండపాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కాడె సూర్యనారాయణ, దేవి జనార్ధన్, రాజేశం గౌడ్, ఒడ్నాల శంకరయ్య, జంగ మహేందర్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): పట్టణంతోపాటు మండలంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్ పెద్ద చెరువు వద్ద వరుస క్రమంలో నిమజ్జనం చేశారు.

పెద్దపల్లిరూరల్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. కొన్ని గ్రామాల గణనాధులు గోదావరిఖని గంగానదికి తరలించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. అమర్‌నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు సన్మానించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. డీసీఈబీ కార్యదర్శి హనుమంతు, ఎంఈఓ సురేందర్ కుమార్, ప్రభుత్వ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమిషనర్ రాంరెడ్డి, హెడ్‌మాస్టర్ చాట్ల ఆగయ్య, రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్యనారాయణ, కోశాధికారి కర్రె ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి, కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, కనకయ్య, ఫణీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంబాల తిరుపతిని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయం ఎదుట సన్మానించారు. మాజీ సర్పంచ్‌లు ఆడేపు శ్రీదేవి రాజు, మాదాసు సతీష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ నబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, ఎనగంటి రవి, ఆడేపు శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్, గోలి సుధాకర్, శంకర్, రవి, రాజయ్య పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్రెపల్లి మాడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని 30 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు వారికి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం రానున్న బతుకమ్మ పండుగకు వంద కోలలను కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, పూసాల రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుస్, స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో సుల్తానాబాద్ శ్రీవాణి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్‌కు జిల్లా స్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డును ప్రదానం చేశారు.

మంథని, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంథనిలో ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతలు రాధాకిష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పాఠశాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి


ఆసుపత్రిని ప్రారంభిస్తున్న శ్రీనుబాబు

మంథని, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి రంగంలో యువత రాణించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేలా కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు సూచించారు. హనుమాన్ నగర్‌లో గురువారం రాత్రి ఆదిత్య హాస్పిటల్‌ను శ్రీనుబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మంథని ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి నిర్వాహకులు సాయిని కృష్ణ, మేడగోని వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కోదండరాం

ఓదెల, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కోదండరాం కీలకపాత్ర పోషించారని ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను నిర్వహించారు. కందుల అశోక్, నూతి శంకర్, గడిగొప్పుల సంతోష్, రామినేని కుమారస్వామి, ఎల్లయ్య, చర్లపల్లి సురేష్, సమ్మయ్య, కొమరయ్య పాల్గొన్నారు.